రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268


# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక


సంపుటి : 25 | సంచిక : 1 | హైదరాబాద్ | శుక్రవారం 20 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## పార్లమెంటు ఆవరణలో బాహాబాహీ!

భారతదేశ పార్లమెంటు చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని దృశ్యం గురువారం ఆవిష్కృతమైంది. అధికార, విపక్షాల మధ్య ఇప్పటివరకూ జరుగుతున్న మాటల యుద్ధం గురువారం భౌతిక దాడులకు దారితీసింది.

- చరిత్రలో ఎన్నడూ చూడని దృశ్యం
- ఇండియా, ఎన్‌డీఏ ఎంపీల పోటాపోటీ నిరసనలు
- హత్యాయత్నం జరిగింది: బీజేపీ
- బీజేపీ వాళ్లే అడ్డుకొని నన్ను, ఖర్గేను తోసివేశారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : భారతదేశ పార్లమెంటు చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని దృశ్యం గురువారం ఆవిష్కృతమైంది. అధికార, విపక్షాల

- మిగతా 3వ పేజీలో



## ఫార్ములా - ఈ రేసు కేసులో

# ఏ1గా కేటీఆర్

## ఏ2 అర్వింద్‌కుమార్.. ఏ3 చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి

- ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు
- ఏసీబీకి ఫిర్యాదు చేసిన పురపాలక కార్యదర్శి దానకిశోర్
- విచారణలో మరికొందరు అధికారులను చేర్చే అవకాశం
- నిందితులకు తొలుత నోటీసులు.. తర్వాత అరెస్టులు!

ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఏసీబీ కేసు పెట్టింది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను ఏ2గా, నాటి హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంది.

హైదరాబాద్

కేటీఆర్ తదితరులపై అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1),(ఏ) రెడ్ విత్ 13(2) సెక్షన్ 409, 120 బి ప్రకారం కేసు నమోదు చేశారు. మరి కొంతమంది అధికారులను సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి.. ఆ తర్వాత

- మిగతా 2వ పేజీలో



## అవినీతే జరగనప్పుడు కేసు ఎలా నమోదు చేస్తారు ?

### ఇది ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం

- ఫార్ములా ఈ-రేసు కేసుపై కేటీఆర్
- అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్
- మేం ఉద్యమ నాయకుడి బిడ్డలం
- కుట్రలకు భయపడబోమని వ్యాఖ్య

హైదరాబాద్

ఫార్ములా ఈ-రేసుకు సంబంధించి అవినీతే జరగనప్పుడు అవినీతి నిరోధక చట్టం కింద తనపై కేసెలా నమోదు చేస్తారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శమని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కేసుకు సంబంధించి

- మిగతా 2వ పేజీలో



## ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన
- బీఆర్ఎస్ అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందంటూ వ్యాఖ్య
- హరీశ్‌రావు కోరిక మేరకు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్

ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) లీజు టెండర్లపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు కోరిక మేరకు, సభ్యులందరి ఆమోదంతో ఈ విచారణకు ఆదేశిస్తున్నట్టు ఆయన తెలిపారు. మంత్రివర్గంలో చర్చించి, విధి విధానాలను రూపొందిస్తా మని చెప్పారు. గురువారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ%8%% ఓఆర్ఆర్‌పై హరీశ్‌రావు విచారణ కోరటం అభినందనీయమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జైకా నిధులతో

- మిగతా 2వ పేజీలో




## కక్ష సాధింపులొద్దు

- స్థానిక సంస్థల్లో అవిశ్వాసాల సమయం కుదించం: సీఎం
- 79 'మున్సిపాలిటీల' పదవీ కాలం వచ్చే మార్చికి పూర్తి
- నవంబరు దాకా గడువు
- దరఖాస్తుల లెక్క కాదు.. ఎన్ని పరిష్కరించారన్నదే ప్రధానం
- మంత్రుల పనితీరుపై ఐవీఆర్ఎస్ సర్వే: చంద్రబాబు

2

మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గాలపై అవిశ్వాస తీర్మానం పెట్టే సమయాన్ని కుదించరాదని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. వాటి పదవీకాలం వచ్చే ఏడాది మార్చి, నవంబరుల్లో పూర్తవుతున్నందున ప్రత్యేకంగా పనిగట్టుకుని ఎందుకు దించేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.



## ఖర్గేను, నన్ను తోసేశారు

అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని.. గురువారం పార్లమెంటులో చోటుచేసుకున్న ఘటనలు అందులో భాగమేనని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు.

- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఆగ్రహం
- షా క్షమాపణ, రాజీనామాకు డిమాండ్
- నన్ను నెట్టారు.. బ్యాలెన్స్ తప్పి కిందపడ్డా
- దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరిక

న్యూఢిల్లీ: అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని.. గురువారం

- మిగతా 3వ పేజీలో




మరింత త్వరితంగా వీసా అపాయింట్‌మెంట్

## గడువును తగ్గించిన అమెరికన్ ఎంబసీ

3లో

అంతుబట్టని వ్యాధితో

## 8 మంది బాలల మృతి



3లో



ఢిల్లీలో ఏడాదంతా

## పటాసులపై నిషేధం

# కక్ష సాధింపులొద్దు



**అమరావతి :** మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గాలపై అవిశ్వాస తీర్మానం పెట్టే సమయాన్ని కుదించరాదని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. వాటి పదవీకాలం వచ్చే ఏడాది మార్చి, నవంబరుల్లో పూర్తవుతున్నందున ప్రత్యేకంగా పనిగట్టుకుని ఎందుకు దించేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. కక్ష సాధింపులు అవసరం లేదని.. విలువలతో కూడిన రాజకీయాలు చేద్దామని ఆయన స్పష్టం చేశారు. గురువారమిక్కడ వెలగపూడి సచివాలయంలో చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆ సందర్భంగా స్థానిక సంస్థల పాలక వర్గాలపై అవిశ్వాసం పెట్టే విషయమై చర్చ జరిగింది. గతంలో అవిశ్వాసం పెట్టడానికి ఏడాది సమయం ఉండేది. దానిని గత వైసీపీ ప్రభుత్వం మార్చి.. పదవీకాలం నాలుగేళ్లు పూర్తయ్యేవరకు అవిశ్వాసం పెట్టరాదని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీల మేయర్లు, చైర్‌పర్సన్లుగా వైసీపీకి చెందిన వారే ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమయాన్ని కుదించడంపై కసరత్తు జరిగింది. అవిశ్వాస తీర్మానాలు పెట్టడానికి వీలు కల్పిస్తే వారందరినీ దించివేయడానికి అనేకచోట్ల టీడీపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో పాలకవర్గాల పదవీకాలం రెండున్నరేళ్లు పూర్తికాగానే అవిశ్వాసం పెట్టడానికి వీలుకల్పిస్తూ పురపాలక శాఖ ఒక ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచింది. పాలనపై దృష్టి పెడదామని, ఇప్పుడు అవిశ్వాస తీర్మానాలు పెట్టి ఉన్నవారిని దించే వ్యవహారాలు పెట్టుకోకపోవడం మంచిదని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఇప్పుడున్న పాలక వర్గాలకు ఇంకా ఎంత గడువుందని మంత్రి పొంగూరు నారాయణను సీఎం అడిగారు. 79 మున్సిపాలిటీలు/కార్పొరేషన్ల పాలక మండళ్ల పదవీకాలం వచ్చే ఏడాది మార్చితో ముగుస్తుందని, మిగిలిన వాటికి నవంబరులో పూర్తవుతుందని ఆయన బదులిచ్చారు. ఇంత కొద్ది సమయం ఉన్నవాటిని దించాల్సిన అవసరం లేదని సీఎం తేల్చిచెప్పారు. చైర్మన్ వేరే పార్టీ అయినప్పుడు జడ్పీ సమావేశాల్లో తీర్మానాలు చేయడానికి ఒక్కోసారి ఇబ్బంది ఎదురవుతోందని ఒక మంత్రి అనగా.. ముందుగానే అందరితో మాట్లాడి సమన్వయం చేసుకోవాలని, దానికోసం చైర్మన్లను దించాల్సిన పని లేదని సీఎం సూచించారు. దీంతో ఆ ప్రతిపాదనను మంత్రివర్గం తిరస్కరించింది. జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన మూడు భారీ నీటి ప్రాజెక్టులను యథాతథంగా కొనసాగించాలని కేబినెట్ నిర్ణయించింది. పులివెందుల, డోన్, ఉద్దానంలో ఈ ప్రాజెక్టుల నిర్మాణం నడుస్తోంది. పులివెందులకు జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి అక్కడి ప్రజలకు ఉపయోగపడుతున్నందువల్ల ప్రాజెక్టును కొనసాగించి పూర్తి చేద్దామని, ఆయనలా కక్ష సాధింపులు మనకు అవసరం లేదని సీఎం అన్నారు. గ్రామాల్లో రైతులు ప్రస్తుతం వ్యవసాయ పనుల ఒత్తిడిలో ఉన్నారని, అందువల్ల రెవెన్యూ సదస్సులను సంక్రాంతి తర్వాత కూడా నిర్వహించాలని నాదెండ్ల కోరారు. తమకు దరఖాస్తులు బాగానే వస్తున్నాయని, ఇప్పటికే 3.5లక్షలు వచ్చాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. సదస్సుల సమయం పొడిగింపునకు ముఖ్యమంత్రి అంగీకరించారు. కేంద్ర పథకాలు మొత్తం 93 ఉంటే వైసీపీ హయాంలో ఒక్కదానికి కూడా యూసీలు సమర్పించకపోవడంతో అన్నీ నిలిచిపోయాయని మంత్రి కేశవ్ చెప్పారు. ఈ ఆరు నెలల్లో అందులో 70 పథకాలు పునరుద్ధరించగలిగామన్నారు. ప్రభుత్వ విజన్ ప్రణాళిక, 20పాలసీలను మంత్రులు అధ్యయనం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని పెంచడానికి ప్రతి మంత్రి తన శాఖ పరిధిలో పనిచేయాలని సీఎం సూచించారు. రాజధాని అమరావతిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన అసెంబ్లీ భవనం లోపల డిజైన్లు ఎలా ఉండాలో నిర్ణయించడానికి స్పీకర్ అధ్యక్షతన ఒక కమిటీ నియమించాలని కేబినెట్ నిర్ణయించింది.

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

ఓఆర్ఆర్‌ను నిర్మించారని గుర్తు చేశారు. దాన్ని బీఆర్ఎస్ సర్కారు అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందని విమర్శించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్‌ను నిర్మించటంతోపాటు ఐటీ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. తద్వారా తమ పార్టీ నగరాన్ని విశ్వనగరంగా మార్చిందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలుగా కృష్ణా, గోదావరి జలాలను తరలించాలంటూ తమ పార్టీ నేత పీజేఆర్ ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. భాగ్యనగరానికి మెట్రో రైలును తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కానీ గత పాలకులు రూ.వేల కోట్ల విలువగల ఓఆర్ఆర్‌ను అప్పనంగా వేరే వారికి కట్టబెట్టారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమను ఓడించబోతున్నారని తెలిసే%ౌ% వారీ పని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పెద్దలు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. సిట్ విచారణకు సీఎం ఆదేశించటంపై హరీశ్‌రావు స్పందిస్తూ%ౌ%ఓఆర్ఆర్ టెండర్లపై తాను విచారణ కోరలేదన్నారు. అయినా దాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అయితే ముందు టెండర్లను రద్దు చేసి, ఆ తర్వాత విచారణ చేపట్టాలని సూచించారు.

# ఫార్ములా - ఈ రేసు కేసులో ఏ1గా కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

లేదా అదే రోజు అరెస్టు చేసే దిశగా ఏసీబీ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉండబోతున్నారని 'ఆంధ్రజ్యోతి' ముందే చెప్పిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ కొద్ది కాలం కిందట రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన విషయం తెలిసిందే. ఆయన నుంచి అనుమతి వచ్చిన తర్వాత దీనిపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. కేసును ఏసీబీకి పంపాలని క్యాబినెట్‌లో నిర్ణయించారు. సంబంధిత పత్రాలను సీఎస్ శాంతికుమారి ఏసీబీకి పంపించారు. ఫార్ములా ఈ కారు రేసుకు సంబంధించిన సవివరమైన ఫిర్యాదును పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్ ఏసీబీకి పంపారు. బుధవారం సాయంత్రం ఐదున్నరకు ఫిర్యాదు అందింది. దానిని పరిశీలించిన తర్వాత ఏసీబీ డీజీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం నాలుగు గంటలకు కేటీఆర్ తదితరులపై ఏసీబీ సీఐయూ యూనిట్ డీఎస్పీ మజీద్ ఖాన్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సదరు కాపీలను ఏసీబీ కోర్టుకు పంపారు.

## అసలు ఏమిటీ కేసు!?

మీకు ఎకరం భూమి ఉంది! అందులో ఎగ్జిబిషన్ పెట్టుకుంటామంటూ 'ఎ' వచ్చారు! దానికి విస్తృత ప్రచారం కల్పిస్తానంటూ 'బి' వచ్చారు! కొన్ని రోజుల తర్వాత నష్టం వస్తోందని 'బి' వెళ్లిపోయారు! నిజానికి, ఇక్కడ ఎగ్జిబిషన్‌కు భూమి ఇవ్వడం వరకే మీ బాధ్యత. కానీ, ఎగ్జిబిషన్ ఏర్పాటుకు, ప్రచారానికి కూడా మీరే ఎదురు డబ్బులు ఇస్తారా!? అది కూడా.. మీ డబ్బులు కాకుండా ఈ వ్యవహారంతో అస్సలు ఏమాత్రం ఏ సంబంధం లేని పక్క వాళ్ల డబ్బులు ఇస్తారా!? ఈ క్రమంలో అన్ని నిబంధనలను తుంగలో తొక్కుతారా!? ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న దాని ప్రకారం ఫార్ములా ఈ కేసు ఇదే! హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కారు రేసు నిర్వహించడానికి 2022 అక్టోబరులో మూడు పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. వాటిలో ఒకటి.. బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో). రెండోది, తెలంగాణ ప్రభుత్వం. మూడోది, ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ (స్పాన్సర్). ఫార్ములా 1 తరహాలోనే ఫార్ములా ఈ రేసులూ జరుగుతుంటాయి. వీటి 9, 10, 11, 12 సీజన్లను హైదరాబాద్‌లో నిర్వహించడమే ఈ ఒప్పందం. దీని ప్రకారం ట్రాక్ నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే ప్రభుత్వ బాధ్యత. ఇందులో భాగంగా మొదటి రేస్ 11.2.23వ తేదీన పూర్తయింది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. సంబంధిత ఫీజు, ఇతర చెల్లింపులను స్పాన్సర్ సంస్థ చేసింది. మొదటి సీజన్ తర్వాత ఎఫ్ఈవోకు, స్పాన్సరర్‌కు మధ్య విభేదాలు వచ్చాయి. ఒప్పందం నుంచి ఏస్ నెక్ట్స్ జెన్ తప్పుకుంది. ఇంకా కొంత ఫీజు మొత్తాన్ని కూడా చెల్లించాల్సి ఉంది. దీంతో, పురపాలక శాఖ అధికారులు, ఎఫ్ఈవో మధ్య చర్చలు జరిగాయి. స్పాన్సర్ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం



తీసుకోవాలని, ఫీజు కూడా ప్రభుత్వమే చెల్లించాలని భావించారు. రాష్ట్ర ప్రభుత్వమే స్పాన్సరర్‌గా ఉంటుందని మంత్రి కేటీఆర్ మౌఖికంగా చెప్పడంతో అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు చూస్తున్న పురపాలక శాఖ స్పెషల్ సీఎస్ ఫైల్ పంపారు. గత స్పాన్సరర్ స్థానంలో పురపాలక శాఖ ఉంటుందని, మొత్తం రూ.160 కోట్లు ఖర్చవుతుందని అందులో పేర్కొన్నారు. దానిపై అదే రోజు కేటీఆర్ సంతకం చేశారు.

## ఒప్పందం జరగక ముందే చెల్లింపులు

సదరు ఫైల్‌ను 27.9.23న మంత్రి కేటీఆర్‌కు పంపారు. కానీ, అంతకు రెండు రోజుల ముందు అంటే 25వ తేదీనే ఎఫ్ఈఓ ప్రమోటర్ ఫీజు కింద రూ.22,69,63,125 చెల్లించాలంటూ ఇన్‌వాయిసను హెచ్ఎండీఏకి పంపింది. మరో నాలుగు రోజుల్లో రూ.23,01,97,500 రూపాయలకు సంబంధించి మరో ఇన్వాయిస్ పంపింది. నిజానికి, అప్పటికి ఇంకా ప్రభుత్వానికి ఎఫ్ఈఐకి మధ్య రాతపూర్వక ఒప్పందం జరగలేదు. కానీ, ఈ రెండు ఇన్‌వాయిసలకు సంబంధించి డాలర్లలో హిమాయత్ నగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా 2023 అక్టోబర్ 3న, 11న చెల్లింపులు చేసేశారు. ఈ మేరకు హెచ్ఎండీఏ చీఫ్ మేనేజర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

## అనుమతుల్లేకుండానే చెల్లింపులు

నిజానికి.. ఇక్కడ హెచ్ఎండీఏకు, ఎఫ్ఈవోకు ఏ సంబంధం లేదు. కానీ, హెచ్ఎండీఏ ఖాతా నుంచి చెల్లింపులు జరిపేశారు. అంతేనా.. అంత భారీ మొత్తాలను బదిలీ చేసినా.. అందుకు ఎవరి నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోలేదు. డాలర్లలో విదేశాలకు డబ్బులు చెల్లిస్తే ఆర్బీఐ నుంచి అనుమతి తీసుకోవాలి. దానిని తీసుకోలేదు. ఇక, ఆర్థిక శాఖ నుంచి కానీ న్యాయ శాఖ నుంచి కానీ అనుమతి తీసుకోలేదు. పైగా విదేశీ చెల్లింపులు చేసినందుకు హెచ్ఎండీఏకు ఆదాయ పన్ను కింద రూ.8.06 కోట్లు అదనపు భారం కూడా పడింది. వెరసి, హెచ్ఎండీఏ ఖాతా నుంచి రూ.54,88,87,043 చెల్లించారు. నిజానికి, హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం.. పది కోట్లకు మించి ఖర్చు చేస్తే ఆర్థిక శాఖ ద్వారా ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి. కానీ, ఎటువంటి అనుమతి తీసుకోలేదు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని చెల్లింపులు చేయాల్సి ఉంటే మంత్రిమండలి ఆమోదం కూడా తీసుకోవాలి. కానీ, దానిని కూడా తీసుకోలేదు. భవిష్యత్తులో ఎప్పుడో చేసుకోబోయే ఒప్పందాన్ని ఉద్దేశించి ముందే చెల్లింపులు జరిపేశారు. ఈ కేసులో ఇది తీవ్ర ఉల్లంఘనగా ఎఫ్ఐఆర్‌లో ఏసీబీ పేర్కొంది.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కూడా

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 9.10.23న కోడ్ అమల్లోకి వచ్చింది. కానీ, చెల్లింపులు చేసిన తర్వాత 30.10.23న ఎఫ్ఈవోతో పురపాలక శాఖ మరో ఒప్పందం చేసుకుంది. దాని ప్రకారం, స్పాన్సర్ ఫీజు రూ.90 కోట్లతోపాటు ఇతర మౌలిక సదుపాయాలనూ రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుందని అందులో పేర్కొన్నారు. అయితే, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండగా ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకోకుండా ఈ ఒప్పందం చేసుకోవడాన్ని ఉల్లంఘనగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆర్థిక శాఖతోపాటు అధీకృత అథారిటీ ఆమోదం లేకుండా రూ.54.88 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించడం నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఒప్పందంలో హెచ్ఎండీఏ భాగస్వామి కాకపోయినా.. ఒప్పందానికి ముందే హెచ్ఎండీఏ ఖాతా నుంచి చెల్లింపులు జరపడం ఏమిటని విస్మయం వ్యక్తం చేసింది. ఈ అంశాలపైనే ప్రధానంగా ఏసీబీ విచారణ చేయనుంది. అలాగే, డాలర్లలో చెల్లింపులు చేయడం ఫారిన్ ఎక్స్ఛేంజి నిబంధనలకు విరుద్ధం. దీనిపైనా ఏసీబీ దృష్టి సారించనుంది. ఒప్పందం ప్రకారం, రాబోయే మూడేళ్లలో అదనపు ఖర్చులతోపాటు రూ.600 కోట్ల వరకూ చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు సంబంధిత అథారిటీ నుంచి అనుమతి తీసుకోలేదని పేర్కొంది. దీనిపైనా ఏసీబీ దృష్టి సారించనుంది.

## హెచ్ఎండీఏ ఫిర్యాదుతో వెలుగులోకి

ఎఫ్ఈవోకు భారీ చెల్లింపుల్లో ఉల్లంఘనలు జరిగాయంటూ హెచ్ఎండీఏ కమిషనర్ సర్కారు దృష్టికి తీసుకెళ్లారు. ఒప్పందం అమలుకు మంత్రిమండలి ఆమోదం అవసరమని, దానికి ముందు ఆర్థిక, న్యాయ శాఖలు అనుమతి ఇచ్చి ఉండాలని, కానీ, ఇవేవీ జరగలేదని, ఇది తీవ్ర ఉల్లంఘనగా పేర్కొన్నారు. రెం డోసారి ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందని, ఈసీ అనుమతి తీసుకోకుండానే దీనిపై సంతకాలు చేశారని, ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. అధికారులు కానీ వ్యక్తులు కానీ పూర్తి అవ గాహన ఉండి కూడా ఉల్లంఘనలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. హెచ్ఎండీఏ నిధులను దుర్వినియోగం చేసిన కోణంలో మరికొంతమంది అధికారులను ఏసీబీ విచారించే అవకాశాలు కన్పి స్తున్నాయి. నిబంధనలన్నీ తెలిసి కూడా నాటి పురపాలక శాఖ కార్యదర్శి అర్వింద్‌కుమార్ తప్పు చేశారని, నాటి మంత్రి కేటీఆర్ ప్రోద్బలంతోనే ఈ చెల్లింపులు చేశారని ఏసీబీ అధికారులు ప్రాథమిక విచారణలో గుర్తించారు.



# అవినీతే జరగనప్పుడు కేసు ఎలా నమోదు చేస్తారు ?

(మొదటి పేజీ తరువాయి)

గురువారం కేటీఆర్ శాసనసభలోనూ, లాబీల్లోనూ, అనంతరం తెలంగాణ భవన్‌లోనూ మీడియాతో మాట్లాడారు. తాము ఉద్యమ నాయకుడి బిడ్డలమనీ, రాష్ట్ర ప్రభుత్వ కుట్రలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అక్రమ కేసులు, అణచివేతలకు వెరవకుండా ప్రజల తరపున కొట్లాడుతూనే ఉంటామని చెప్పారు. ఫార్ములా ఈ-రేసుకు సంబంధించి తానెలాంటి తప్పూ చేయలేదన్నారు. అందువల్ల న్యాయపరంగా కొట్లాడుతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ కుటుంబం చేస్తున్న అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నందుకే తమపై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఆయన వాపోయారు. సీఎం ఎన్ని రకాలుగా అటెన్షన్ డైవర్షన్‌కు పాల్పడ్డా%ౌ% కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తనపై బనాయించిన అక్రమ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి భంగపాటు తప్పదని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కేసుకు సంబంధించి తగిన సాక్ష్యాధారాలుంటే అసెంబ్లీలోనే చర్చించాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇందుకు సంబంధించి వాస్తవాలను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకనే : ఎమ్మెల్సీ కవిత

తమను, తమ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి%ౌ%కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ అక్రమ కేసుల డ్రామాను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంపై అసెంబ్లీలో చర్చించేందుకు ధైర్యం లేని సీఎం, అక్రమ కేసులతో భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారనీ, ఇది ఆయన అమాయకత్వానికి నిదర్శమని విమర్శించారు.

## తాటాకు చప్పుళ్లకు భయపడబోం : మేడే రాజీవ్‌సాగర్

బీఆర్ఎస్ కార్యకర్తలుగా తాము తాటాకు చప్పుళ్లకు భయపడబోమని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని సీఎం రేవంత్, ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కేటీఆర్‌పై కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు


శాసనసభలో బుధవారం తమ సభ్యుడు హరీశ్‌రావును ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ పేర్కొంది. అందువల్ల ఆయనపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసును ఇస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, కాలేరు వెంకటేశ్, పాడి కౌశిక్‌రెడ్డి తదితరులు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి నోటీసును అందజేశారు.

# తుగ్లక్ నిర్ణయాలతో ఏపీకి రాజధాని లేకుండా పోయింది : ఏపీ మంత్రి పార్థసారథి



వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాలనపై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు. గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. వైసీపీ అసంబద్ధ నిర్ణయాలతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ విమర్శలు చేశారు. రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అంతర్జాతీయస్థాయిలో తెలుగు ప్రజలు గర్వపడే విధంగా పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. దాంట్లో భాగంగానే ప్రపంచబ్యాంక్ , హడ్కో, కేడబ్ల్యూఎఫ్ నిధులతో రూ. 33,137 కోట్లతో 45 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు ఏపీసీఆర్‌డీఏకు కేబినెట్ అనుమతి ఇచ్చిందన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం, స్వచ్ఛమైన త్రాగు నీటి కోసం, కేంద్రం అందించిన జల్ జీవన్ మిషన్‌ని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. నాడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష నుంచి లక్షన్నర కోట్లు ఈ పథకం కింద నిధులు కేంద్రం నుంచి తీసుకోగా జగన్ సర్కార్ కేవలం రూ. 27 వేలు కోట్లు మాత్రమే తీసుకుని వాటిలో కేవలం రూ. 4వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని వెల్లడించారు.

# ఇది స్కాముల పాలన.. కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి స్కాముల పాలన కొనసాగుతుందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేయవలిసిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియాలు నడుస్తున్నాయని. ప్రతీ ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకు మాఫియా ద్వారా వస్తున్న డబ్బులను పంచుకుంటున్నారని విమర్శించారు. ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వెల్లడించారు. ఆరు నెలలు గడవకముందే చంద్రబాబు మోసాలు, అబద్దాలు అందరికీ స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజలపై కరెంటు ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్నాడని వివరించారు. రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలేశారని జగన్ వెల్లడించారు. రైతు భరోసా, పంటల బీమా వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు దొరకక రైతులు నష్టాలపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 27న కరెంటు ఛార్జీల మీద పార్టీ చేపడుతున్న నిరసనలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయని, కేసులు కూడా పెడతారని అధైర్యపడవద్దని సూచించారు. చంద్రబాబు విజన్ 2047 పేరిట మరో డ్రామాకు తెర తీశారని ఆరోపించారు.

# పార్లమెంటు ఆవరణలో బాహాబాహీ!

(మొదటి పేజీ తరువాయి)

మధ్య ఇప్పటివరకూ జరుగుతున్న మాటల యుద్ధం గురువారం భౌతిక దాడులకు దారితీసింది. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు ఒకవైపు.. కాంగ్రెస్ పార్టీ అమిత్ షా మాటల్ని వక్రీకరించటమే కాక వారి హయాంలో అంబేద్కర్‌ను అవమానించారని పేర్కొంటూ అధికార పక్ష సభ్యులు మరోవైపు.. పార్లమెంట్ ప్రాంగణంలో పోటాపోటీగా నిరసనలు చేపట్టారు. ఆ నిరసనలు తోపులాటకు దారితీసి ఉద్రిక్తత ఏర్పడింది. బీజేపీకి చెందిన ఇద్దరు ఎంపీలు గాయపడి ఆస్పత్రి పాలు కాగా, ఆ పార్టీకే చెందిన ఓ మహిళా ఎంపీ తన పట్ల రాహుల్‌గాంధీ అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు. రాహుల్ గాంధీ తోసేయడం వల్లే తమ ఎంపీలు గాయపడ్డారని బీజేపీ ఆరోపించగా.. తొలుత వాళ్లే తనను నెట్టివేశారని, తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా తోసివేస్తే ఆయన మోకాలికి గాయమైందని రాహుల్ గాంధీ అన్నారు. తమ సభ్యులపై హత్యాయత్నం జరిగిందని బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, బాన్సురీ స్వరాజ్ రాహుల్‌గాం?ధీపై పార్లమెంట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. 84 ఏళ్ల ఖర్గే పట్ల బీజేపీ ఎంపీలు అనుచితంగా ప్రవర్తించారంటూ కాంగ్రెస్ ఎంపీలు దిగ్విజయ్ సింగ్, ముకుల్ వాస్నిక్ తదితరులు అదే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండు పార్టీల నేతలు పరస్పరం నిందించుకుంటూ, జరిగిన ఘటనపై దర్యాప్తు జరిపించాలంటూ ఉభయ సభల అధ్యక్షులకు లేఖలు రాశాయి. ఇరు వర్గాలూ తమ కథనాలను సమర్థించుకుంటూ వీడియోలు విడుదల చేశాయి. ఈ మొత్తం ఉదంతం ఉభయ సభలను కుదిపివేయడంతో గందరగోళం, నినాదాల మధ్య ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకుండా శుక్రవారానికి వాయిదా పడ్డాయి.



### మకరద్వారం వద్ద ఉద్రిక్తత

గురువారం ఉదయం పార్లమెంటు కార్యకలాపాలు ప్రారంభం కావటానికి ముందే ఎన్‌డీఏ, ఇండియా ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, సుప్రియా సూలేతో పాటు కాంగ్రెస్, డీఎంకే, ఆర్జేడీ, ఎస్పీ, ఎన్సీపీ (శరద్‌పవార్), వామపక్షాలు తదితర పార్టీల సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్‌కు సంకేతంగా పలువురు ఎంపీలు నీలి రంగు టీషర్టులు ధరించారు. నిరసన అనంతరం ఊరేగింపు గా.. పార్లమెంటులోకి ఎంపీల ప్రవేశద్వారమైన మకర ద్వారం నుంచి లోపలికి వెళ్లేందుకు అక్కడికి చేరుకున్నారు. అయితే, ఆ సమయంలో మకరద్వారం వద్ద అధికారపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు అవమానం జరిగిందని, దానికి ఆ పార్టీ క్షమాపణ చెప్పాలంటూ వారు నినాదాలిచ్చారు. ప్రతిపక్ష ఎంపీలు అటువైపు రావటంతో.. ఇరు వర్గాలు పోటాపోటీగా నినాదా లు చేయటం ప్రారంభించాయి. దీనితో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేపీ సభ్యులు కర్రలతో కూడిన ప్లకార్డులను పట్టుకొని, ఆ కర్రలతో తమ మీద దాడి చేశారని, తాము పార్లమెంట్ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. రాహు లే తమ మీద దాడి చేసి తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీలను గాయపర్చారని బీజేపీ సభ్యులు ఆరోపించారు. ముఖేశ్ రాజ్‌పుత్ అనే ఎంపీని రాహుల్ బలంగా తోసివేశారని, ఆయన ప్రతాప్ సారంగి అనే మరో ఎంపీపై పడ్డారని, ఇరువురూ గాయపడటంతో వారిని ఆస్పత్రికి తరలించాల్సి వచ్చిందని తెలిపారు. రాహుల్ కారణంగానే తాను గాయపడ్డానని 69 ఏళ్ల ప్రతాప్ సారంగి ఆరోపించారు. తనను రాహుల్ తోసి వేశారని ముఖేశ్ చెప్పారు. కాగా, ఇతర ఎంపీలను కొట్టేందుకే మీరు కరాటే, కుంగ్‌ఫూ నేర్చుకున్నారా అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ.. రాహుల్‌ను ప్ర శ్నించారు. కాగా, తానెవరినీ తోసేయలేదని రాహుల్ గాంధీ చెప్పారు. తాను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా బీజేపీ ఎంపీలే తనను బెదిరించి తోసేశారని ఆరోపించారు. తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా తోసేశారని చెప్పారు. దీనిపై ఖర్గే కూడా స్పందించారు. బీజేపీ ఎంపీలు తనను నెట్టివేస్తే కూలబడ్డానని, తన మోకాలికి గాయమైందని, కుంటుకుంటూ సభలోకి వెళ్లానని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ఈ దాడిపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ పార్లమెంటులోకి రాకుండా బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారని కాంగ్రెస్ ఎంపీలు ఓం బిర్లాను కలిసి ఫిర్యాదు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించారని పేర్కొంటూ, ఆయన మీద రాజ్యసభ చైర్మన్‌కు ప్రతిపక్ష నేత ఖర్గే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు సమర్పించారు. మరోవైపు.. తాము ఊరేగింపుగా వెళ్తుండగా బీజేపీ ఎంపీలే అడ్డుకున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఓ వీడియో విడుదల చేయగా.. బీజేపీ మరో వీడియో విడుదల చేసింది. గాయపడి నేల మీద కూర్చున్న బీజేపీ ఎంపీ సారంగి వద్దకు రాహుల్ రావటం, రాహుల్‌ను ఉద్దేశించి 'మీకు సిగ్గు లేదా! మీరు గుండాలా వ్యవహరిస్తున్నారు' అని మరో బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే వ్యాఖ్యానించటం ఆ వీడియోలో కనిపించింది. సారంగే తనను తోసివేశారని రాహుల్ అంటున్నట్లుగా ఆ వీడియోలో ఉన్నది.

### గేట్ల వద్ద ఆందోళనలు చేయొద్దు: స్పీకర్

పార్లమెంట్ ప్రాంగణంలో తోపులాట నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్‌కు సంబంధించిన గేట్ల వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టవద్దని ఎంపీలకు సూచించారు. అన్ని ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు.

# బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి నిరసన..



రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.



# అమిత్ షా వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాలలు


రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మంగళవారం రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతున్నది. షా వ్యాఖ్యలు అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించడమేనని విపక్ష పార్టీల నేతలు కేజ్రీవాల్, లాలూ ప్రసాద్ యాదవ్ తదితరులు మండిపడ్డారు. అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి, క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో షా వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళనలు జరిగాయి. మహారాష్ట్రలోని లాతూర్‌లో వంచిత్ బహుజన్ అఘాడీ(వీబీఏ) నేతృత్వంలో అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే షాపై ఆయన రాజ్యసభలో సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కాగా, కాంగ్రెస్ పార్టీనే అంబేద్కర్‌ను అవమానించిందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గురువారం పేర్కొన్నారు.

# వాట్సాప్‌లోనూ చాట్‌జీపీటీ

కృత్రిమ మేధ వేదిక ఓపెన్ ఏఐ మరో కొత్త సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ఇక నుంచి చాట్‌జీపీటీ కోసం ఎలాంటి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోనక్కర్లేదు. దాని సేవలను నేరుగా వాట్సాప్‌లోనూ వినియోగించుకోవచ్చునని ఓపెన్ ఏఐ ప్రకటించింది. వేరే యాప్, అకౌంట్‌తో సంబంధం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే దీనిని వాడవచ్చు. 18002428478 నంబర్‌తో వాట్సాప్‌లో చాట్ చేయవచ్చు. మనం అడిగిన సందేహాలు, ప్రశ్నలకు ఇది సమాధానం చెపుతుంది. ఇంతకాలం కెనడా, అమెరికాలకే పరిమితమైన సేవలు ఇకనుంచి భారత్‌లో కూడా పొందవచ్చు. అయితే దీని రోజువారీ వాడుకపై పరిమితి ఉంటుంది. మెటా ఏఐ చాట్‌బాట్‌కు పోటీగా ఓపెన్‌ఏఐ దీనిని వాట్సాప్‌లో ప్రవేశపెట్టింది.

# ఖర్గేను, నన్ను తోసేశారు

(మొదటి పేజీ తరువాయి)



పార్లమెంటులో చోటుచేసుకున్న ఘటనలు అందులో భాగమేనని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. గురువారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు అదానీ లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైందని.. దాని పై చర్చించాలని తాము కోరామని, కానీ ఆ చర్చ జరగకుండా సమావేశాలు మొదలైనప్పటి నుంచీ బీజేపీ ఇదే పనిచేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనాసరళిఎప్పుడూ రాజ్యాంగం, అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఉంటుందని.. అందుకే ఆయన జ్ఞాపకాలను చెరిపివేయాలని కోరుకుంటున్నాయని రాహుల్ మండిపడ్డారు. "కేంద్ర హోంమంత్రి తన వ్యాఖ్యల ద్వారా తన ఆలోచనా తీరును బయటపెట్టుకున్నారు. ఆయన క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని మేం డిమాండ్ చేశాం. కానీ ఆ రెండూ జరగలేదు. ఇవాళ వాళ్లు ఒక కొత్త గత్తరకు తెరతీశారు. మేం అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంటు హౌస్‌కు వెళ్తున్న సమయంలో.. బీజేపీ ఎంపీలు చేతుల్లో కర్రలు పట్టుకుని మెట్ల వద్ద నిలబడి, మమ్మల్ని లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు"అని తెలిపారు. "నేను పార్లమెంటులోకి వెళ్తుంటే బీజేపీ ఎంపీలు నన్ను అడ్డుకుని, తోసేస్తూ బెదిరించారు" అని ఆవేదన వెలిబుచ్చారు. ఖర్గే, ప్రియాంకను కూడా తోసేశారా? అని మీడియా ప్రశ్నించగా.. "అది కూడా జరిగింది. కానీ, ఈ తోపులాటలకు మేం బెదరం"అని రాహుల్ స్పష్టంచేశారు. పార్లమెంటు మకర ద్వారాన్ని చూపుతూ.. "ఇది పార్లమెంటులోకి ప్రవేశించే ద్వారం. లోపలికి వెళ్లడానికి మాకు హక్కుంది. బీజేపీ సభ్యులు మమ్మల్ని లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశా రు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా.. అందుకు క్షమాపణ చెప్పి, రాజీనామా చేసి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. ప్రధాని మన దేశాన్ని అదానీకి తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.



## అంతుబట్టని వ్యాధితో 8 మంది బాలల మృతి

జమ్మూ కశ్మీరులోని రాజౌరీ జిల్లాలో అంతుబట్టని వ్యాధితో 8 మంది బాలలు ప్రాణాలు కోల్పోయారు. వీరు బధాల్ గ్రామంలోని రెండు కుటుంబాలకు చెందినవారు. వైద్య పరీక్షలు చేయడంతోపాటు వ్యాధిని త్వరగా గుర్తించడం కోసం బీఎస్ఎల్-3 మొబైల్ ల్యాబొరేటరీని రాజౌరీకి పంపించారు. జమ్మూలోని వైద్య కళాశాల, దవాఖానలో ఆరు రోజులపాటు చికిత్స పొందిన 12 ఏళ్ల బాలుడు బుధవారం తుది శ్వాస విడిచాడు. దీంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది.



## ఐదుగురు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు హతమయ్యారు. ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం మేరకు కద్దేర్‌లోని బేహిబాగ్ ప్రాంతంలో బుధవారం రాత్రి నుంచి పోలీసులు, భద్రతా సిబ్బంది కలిసి ఉమ్మడిగా నిర్బంధ తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో వారిపై కొందరు ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో వీరు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో ముజాహిదీన్ టాప్ కమాండర్ ఫారూక్ అహ్మద్ భట్ అలియాస్ నలి సహా ఐదుగురు మరణించారు. ఫారూక్ పలు ఉగ్రవాద నేరాలతో సంబంధాలున్నాయని అధికారులు తెలిపారు.



## ఢిల్లీలో ఏడాదంతా పటాసులపై నిషేధం

నగరంలో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకోవటంతో పటాసులపై పూర్తిస్థాయిలో నిషేధం విధించినట్టు ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ నేపథ్యంలో అన్ని రకాల పటాసులపై ఢిల్లీ తరహా నిషేధాన్ని అమల్లోకి తేవాలని హర్యానా, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీలో గాలి కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గత కొద్ది రోజులుగా విచారణ జరుపుతున్నది. పూర్తిస్థాయిలో బ్యాన్ విధించలేమని సుప్రీంకు యూపీ తెలియజేసింది.



## ధన్‌ఖడ్‌పై అభిశంసన నోటీస్ తిరస్కరణ

రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌పై విపక్షాలు ఇచ్చిన అభిశంసన తీర్మానం నోటీస్‌ను సభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ గురువారం కొట్టివేశారు. దేశ రాజ్యాంగబద్ధ సంస్థల ప్రతిష్ఠను తగ్గించేలా, ఉప రాష్ట్రపతిని కించపరిచేలా తీర్మానం దురుద్దేశంతో ఉందని హరివంశ్ అభిప్రాయపడ్డారు. ధన్‌ఖడ్‌ను విపక్షం వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకొని, ప్రచారం కోసం అభిశంసనను కోరిందని ఆయన తన రూలింగ్‌లో పేర్కొన్నారు. తనపై వచ్చిన అభిశంసన తీర్మానం నోటీస్ పరిశీలన నుంచి ధన్‌ఖడ్ వైదొలగడంతో డిప్యూటీ చైర్మన్ దాన్ని పరిశీలించి తిరస్కరించారు. ఉప రాష్ట్రపతి తొలగింపునకు సంబంధించిన 67(బీ) అధికరణ కింద ఇచ్చే ఏ నోటీస్‌నైనా కనీసం 14 రోజుల ముందు ఇవ్వాలని స్పష్టం చేశారు. విపక్షం ఇచ్చిన నోటీస్‌కు సదుద్దేశం లేదన్నారు.

## మరింత త్వరితంగా వీసా అపాయింట్‌మెంట్

అమెరికా వెళ్లాలనుకొనే భారతీయులకు వీసా అపాయింట్‌మెంట్‌పై కొత్త నిబంధనలను అమలుచేయనున్నట్టు ఆ దేశ రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ నిబంధనలు జనవరి ఒకటో తేదీనుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచి చూసే గడువు తగ్గుతుందని పేర్కొంది. అందరికీ సమాన అవకాశాలు లభించేలా ఈ మార్పులు చేసినట్టు తెలిపింది. వీసా కోసం దరఖాస్తు చేసుకొనేవారు ఒకవేళ తమకు లభించిన అపాయింట్‌మెంట్ రోజున వెళ్లడం వీలుకాకపోతే అదనపు ఫీజు చెల్లించకుండానే ఆ రోజును మరో తేదీకి మార్చుకోవచ్చని వివరించింది. రెండోసారి కూడా వీలుకాకపోతే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకొని, తగిన రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. తాము కోరుకున్న ప్రదేశంలోనే వీసా అపాయింట్‌మెంట్‌కు వెళ్లవచ్చని తెలిపింది.



## ట్రాన్స్ జెండర్లు గౌరవప్రదంగా వైద్య సేవలను పొందాలి.

**జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 19)**

ట్రాన్స్ జెండర్లు గౌరవప్రదంగా వైద్య సేవలను పొందాలని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ ల ప్రత్యేక మైత్రి క్లినిక్ ను అధికారులు, క్రాస్ జెండర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ట్రాన్స్ జెండర్ వివక్షరహిత వైద్య సేవలను పొందేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైత్రి క్లినిక్లను ఏర్పాటు చేసిందన్నారు. ట్రాన్స్ జెండర్లందరూ ఈ మైత్రి క్లినిక్ ల ద్వారా తమ గుర్తింపు కార్డులతో వైద్య సదుపాయాల్ని పొందవచ్చునని అని తెలిపారు. ప్రతి ఒక ట్రాన్స్ జెండర్ ట్రాన్స్ జెండర్ గుర్తింపు కార్డును పొంది, ప్రభుత్వ అందించు అన్ని రకాల లబ్ది పొందాలన్నారు. ఈ గుర్తింపు కార్డులను పొందేందుకై ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాన్స్ జెండర్ లకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 155326 హెల్ప్ లైన్ నంబర్ ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమరెడ్డి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, నిర్మల్ సిడిపిఓ నాగమణి, ఏ సిడిపిఓ నాగలక్ష్మి, ట్రాన్స్ జెండర్లు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 10 ఏళ్లలో వాళ్లు ఏం చేయలేకనే సాగునీటి రంగం వెనుకబడింది

**ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచనలను పరిగణలోకి తీసుకుంటాం**

**అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 19)**

గత10 సంవత్సరాల పాలనలో గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే సాగునీటి రంగం ఎంతో వెనుకబడిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచనలను పరిగణలోకి తీసుకొని పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పునరుద్ధరిస్తామని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వెల్లడించారు. బ్రహ్మేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు పరికరాలు దొంగతనానికి గురయ్యాయని ప్రస్తావించగా, మంత్రి గత పాలకుల వైఫల్యాలు ఎండగడుతూ, వీటి విషయంలో ఉద్యోగ నియామకాలు సైతం జరిపామని లిఫ్ట్ ఇరిగేషన్ ను పునరుద్ధరిస్తామన్నారు. వీటి విషయంలో ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని, ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మరింత దృష్టి సారించి, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తి చేస్తామన్నారు. పలుమార్లు రామారావు పటేల్ పేరును ప్రస్తావించడంతో మన నియోజకవర్గంలో సాగునీటి రంగానికి నిధులు వస్తాయన్న ఆశ ఏర్పడింది. అదేవిధంగా గడ్డెన్న వాగు ప్రాజెక్టు, గుండెగాం పునరావాసం అంశాలను సైతం పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఎక్కువసేపు ముధోల్ నియోజక వర్గానికి సంబంధించిన అంశాలపై మంత్రి ఎక్కువ సేపు మాట్లాడడం తో ప్రజల్లో హర్షం వ్యక్తమైంది.




## విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ విఫలం

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్**

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 19**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం రోజున స్థానిక బి వై నగర్ లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీ కాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగా రపు రజనీకాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడు స్తున్న ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని అన్నారు. పెండింగ్లో ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఫీజులు బకా యిలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీ న వర్గాల విద్యార్థులు, యాజమాన్యాలు సైతం తీవ్రంగా ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. గురుకులాలలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతు న్నారని,పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే అమలు చేయాలని జగి త్యాల జిల్లా పెద్దాపూర్ గురుకులాలకు ఇటీవల డిప్యూటీ సీఎం బట్టి విక్ర మార్క వెళ్లి సందర్శించిన గురుకుల లోనే విద్యార్థులు మరల పాము కాటుకు గురి అవడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్,కుర్ర రాకేష్ ,గుండెల్లి కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థినిలు మీ భద్రతకు సంబంధించిన సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి.

ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలి.

విద్యార్థినుల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి మండలంలో పోలీస్ అక్క పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక

మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా పోలీస్ అక్కకు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్**

**సిరిసిల్ల ముస్తాబాద్ డిసెంబర్ 19**

మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని జిల్లా ఎస్పీ గారు విద్యార్థులకు పిలుపు నిచ్చారు.విద్యార్థులని చైతన్య పరచాలనే ఉద్దేశ ంతో ముస్తాబద్ మండలంలో AMR ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్, గంజాయి ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..**

మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు,మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు .మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

**విద్యార్థినులు మీ సమస్యలపై నేరుగా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేయండి...**

విద్యార్థినులు భద్రతయే లక్ష్యంగా జిల్లాలో అన్ని మండలాల్లో పోలీస్ అక్క పేరుతో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందని, ఈ పోలీస్ అక్క ఆయా మండలలో ఉన్న కళాశాలలు, పాఠశాలలతో కలుపుకొని ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేస్తు విద్యార్థినులు మీ సమస్యలపై పిర్యాదు అందగానే వెంటనే స్పందిస్తు అండగా నిలుస్తూ వారిలో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందన్నారు.అంతే కాక జిల్లా షే టీం తో కలసి కళాశాలలు, పాఠశాలలతో మహిళ చట్టాలు, పొక్సో యాక్ట్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

**ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలి...**

గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీస్ శాఖ విన్నూత కార్యక్రమాలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలాలు,గంజాయి కిట్ల సహాయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ఈ సంవత్సరం 93 కేసులలో 211 మందిని అరెస్ట్ చేసి 41 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని గంజాయి పై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు.ప్రతి పాఠశాలలో, కలశాలలో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాధకద్రవ్యాలు, గంజాయి పై అవగాహన కల్పించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు.విద్యార్ధిని విద్యార్థుల సోషల్ మీడియా (ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్)కు దూరంగా ఉండాలని ,ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు, సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని,మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 సమాచారం ఇవ్వగల రని, సమా చారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.ఈ కార్య క్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్ , షీ టీం ఏ.ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**భీమదేవరపల్లి డిసెంబర్19( ప్రజా తీర్పు విలేఖరి)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా వాఖ్యలకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గురువారం భీమదేవరపల్లి మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్ ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో రాస్తారోక చేసి అమిత్ షా,దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను నిన్న జరిగినటువంటి పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అని పలుమార్ల సంబోధిస్తూ కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది. అంబేద్కర్ అనే బదులు ఏదో ఒక దేవుడిని స్మరించుకుంటే సర్గలోకం దొరుకుతుందని ఎగతాళి చేసి పార్లమెంట్లో అవహేళనగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జెఏసి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండలం జెఏసి చైర్మన్ దేగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,రాష్ట్ర కార్యదర్శిలు తోందూరి ఎల్లన్న,కండె సుధాకర్, మాడుగుల అశోక్, రేణిగుంట బిక్షపతి, మాడుగుల ఈశ్వరయ్య, టి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి,మాడుగుల సంపత్ కుమార్,తాడూరి చిరంజీవి,చిదురల స్వరూప, శారద, చంద్రకళ ,పచ్చనూరు కరుణాకర్,తాళ్లపల్లి మధుకర్, కొమ్ముల నాగేష్ కొమ్ముల రవీందర్,వేములు జగదీష్, గడిపే ప్రసాద్ మంచాల వెంకటస్వామి,పుల్ల రాంకుమార్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ప్రమాదం కార్మికుడు మృతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,(సందీప్) డిసెంబర్ 19,**

మణుగూరు సింగరేణి లో టెంపర్ బోల్తా పడి కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే మణుగూరు ఓసి 2 లో ఓబీ గుట్ట పై డంపర్ తో మట్టి డంపు చేస్తున్న క్రమంలో బంపర్ బోల్తా పడి ఈపీ ఆపరేటర్ మోల్ చందు (60) మృతి చెందాడు. కొత్తగూడెం నుండి డిప్యూటేషన్ మీద మణుగూరులో డంపర్ ఆపరేటర్ గా కార్మికుడిగా ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కొడుకులు. మృతుడు మృతదేహానికి సంతాపం తెలిపి నివాళులు అర్పించిన కార్మిక సంఘం నాయకులు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది

**అంబేద్కర్ ను గౌరవిస్తూ, ఆయన ఆశయాల కోసం కృషి చేస్తుంది బిజెపి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 19 )**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పనిగట్టుకొని వక్రీకరించి దుర్మార్గ రాజకీయాలు చేస్తుందని, అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని గౌరవించని చరిత్ర కాంగ్రెస్ కే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకు వచ్చిందేవరని ప్రశ్నించారు. అంబేద్కర్ పై గౌరవం లేకుండా ఆయనను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. అంబేద్కర్ లాంటి మహానీ యుడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు పనికిమాలిన రాజకీయాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేసి, ప్రజల ను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి నీచ రాజకీయాలు చేసిందన్నారు. నేడు మళ్లీ అదే విధంగా పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ట రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుట్రలు, పనికిమాలిన రాజకీ యాలు దేశ ప్రజలందరికీ అర్థమ వుతున్నాయని, వారి ఆందోళన , నిరసన కార్యక్ర మాలను ప్రజలు విశ్వస ించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్ కు భారతరత్న వచ్చిందన్నారు. బిజెపి సహకారంతో అంబేద్కర్ రాజ్యసభలో అడుగుపెట్టారన్నారు. కేంద్రం లోని మోడీ ప్రభుత్వం 2014 నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ను గౌరవిస్తూ, రాజ్యాంగ విలువ లను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్న ఏకైకపార్టీ బిజెపి అన్నారు. ఇట్టి సమావేశంలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు వాసాల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు ,గుంజేటి శివ,కొత్తపల్లి కౌన్సిలర్ శేకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, ఓ బి సి మోర్చ నాయకులు అడిచేర్ల రాజు,బీజేపీ మండల అధ్యక్షులు సంతోష్,రతన్, శేకర్, ఆవుదుర్తి శ్రీనివాస్,తనుకు సాయి కృష్ణ, పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష

**సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్**

**అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి.**

**దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 19**



ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని సిపిఎం జిల్లా కార్యదర్శి ము శం రమేష్ అన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది. సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ము శం రమేష్ రమేష్ మాట్లాడుతూ.... కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని,అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు,కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను,అస్పృశ్య తులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారు.ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటు వంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అమిత్ షా రాజీనామా చేయాలి. అన్నారు.ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసిన టువంటి జీవించే హక్క, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం రమణ,జిల్లా కమిటీ సభ్యులు,సురంపద్మ, అన్నదాస్ గణేష్, రమేష్ చంద్ర పాల్గొన్నారు.



## నాణ్యతతో మెనూ తప్పనిసరిగా పాటించాలి :ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష

**ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్వాడిల్లో ఆకస్మిక తనిఖీ**

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్**

**సిరిసిల్ల ఎల్లారెడ్డి పేట/ ముస్తాబాద్, డిసెంబర్ -19**

ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్వాడిల్లో తప్పనిసరిగా నాణ్యతతో మెనూను పాటించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సూచించారు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం, వెంకటాపూర్ గ్రామాలు, ముస్తాబాద్ మండలం ఆవునూర్ లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా విద్యాలయాల్లో మెనూ చార్ట్ ను ముందుగా పరిశీలించారు.అనంతరం అక్కడ సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలు, వాటికి వినియోగిస్తున్న వివిధ పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు.స్టోర్ రూమ్ లోని నిల్వ చేసిన పదార్థాలను పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడారు. విద్యాలయాల్లో ప్రభుత్వ నిబంధనలు మేరకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను విద్యార్థులకు పెట్టాలని సూచించారు. కచ్చితంగా మెనూ పాటించాలని పేర్కొన్నారు. ఆహార ప్రాంతాలు సిద్ధం చేస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఇక్కడ ఆయా విద్యాలయాల హెచ్ఎంలు అంగన్వాయ అంగన్వాడి కేంద్రాల బాధ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందివ్వాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్**

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి**



గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల రుణాలను మంజూరు చేయడంలో బ్యాంకుల పనితీరు పై సమీక్షించారుద.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి లబ్ధిదారులకు నిర్దేశిత లక్ష్యం మేరకు చేరేలా స్వయం ఉపాధి రుణాలను సకాలంలో అందించాలన్నారు. అలాగె కేంద్ర, రాష్టలకు సంభందించిన ప్రస్తుతం ఉన్న స్కింలతో పాటు నూతన స్కీమ్ ల స్వయం ఉపాధి రుణాలను ప్రాధాన్యతగా తీసుకుని అందించాలిన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర, వ్యాపార, ఎంఎస్ ఎంఇ ఋణాలను అందించాలని అన్నారు.స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ రుణాల లక్ష్యం 895.69 గాను 643 కోట్ల రుణాలను అందించామని మిగతా లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆర్సెటి ఒక వరమని సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ఆర్ సెటి లో 10 నుండి 60 రోజుల వ్యవదితో వివిధ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి రుణాలను కూడా అందించడం కూడా జరుగుతుంది కాబట్టి బ్యాంకర్లు మీ వద్దకు వచ్చే గ్రామీణ నిరుద్యోగులకు ఆర్ సెటి గురించి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి గణేష్, నాబార్డ్ ఏజిఎం నిఖిల్, ఆర్ సెటి డైరెక్టర్ రాజలింగం, వివిధ బ్యాంక్ ల ఆర్ఎంలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు బస్సులు నడపాలని డిపో కి వినతి పత్రం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 19**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సుల సంఖ్య పెంచి సమయపాలన బస్సులు నడపాలని సిరిసిల్ల ఆర్టిసి డిఎంకు బి ఆర్ ఎస్ వి కంచర్ల రవి గౌడ్ గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల పాఠశాలల సమయంలో పొద్దున మరియు సాయంత్రం విద్యార్థుల కోసం అధికంగా బస్సులు నడిపించాలని సమయానికి నడిపించాలని విద్యార్థులు సాయంత్రం వేళలో రెండు మూడు గంటలు బస్సుల కోసం ఎదురు చూస్తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని గంటలు గంటలు బస్ స్టాప్ లో విద్యార్థులు ఎదురుచూస్తూ ఉంటే వాళ్ళు ఇంటికి వెళ్లి ఎప్పుడు చదువుతారు అని ప్రశ్నించారు, బస్సుల సంఖ్యను పెంచి సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వున్న గ్రామాలకు బస్సులను నడిపించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.విద్యార్థులకు బస్సులలో నిలబడడానికి కూడా ప్లేస్ ఉండటం లేదని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని. తొందరలోనే అకాడమిక్ ఇయర్ ముగుస్తుందని విద్యార్థులకు పరీక్ష సమయాలకు సరైన టైంలో అత్యధికంగా బస్సులు నడిపించాలని ఇప్పటికీ కొన్ని గ్రామాలకు బస్సులు వెళ్లడం లేదని అలాంటి గ్రామాలకు కూడా బస్సులు నడిపించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున ఈరోజు ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ . నాయకులు, నవీన్, ముగ్ధం అనిల్ గౌడ్, తడిగోపుల వినయ్, సామల శ్రీకాంత్, శ్రీనివాస్, దేవరాజు పాల్గొన్నారు..



## ఉరి వేసుకుని చికిత్స పొందుతూ యువకుడు మృతి.

**ప్రజా తీపి బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 19**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి నర్సయ్య 45 యువకుడు ఉరివేసుకొని చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందడం జరిగింది.కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దొమ్మాటి నర్సయ్య భార్య పద్మలు సంతానం లేకపోవడంతో ఒక అమ్మాయిని దత్తత తీసుకొని పెంచుకుంటున్నారు.నర్సయ్య ఈ మధ్యకాలంలో మద్యం అధికంగా సేవిస్తూ ఉండడంతో భార్య మందలించిందని అన్నారు. డిసెంబర్ 10వ తేదీన ఇంటిలోనే ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గ్రామస్తులు తలుపులు తీసి రక్షించడానికి ప్రయత్నించారు. అదే రోజు సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేస్తుండగా ఈరోజు తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అయ్యప్ప స్వాములు క్షేమంగా ప్రయాణించండి

**భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్**

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 19)**



కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వాహనాల్లో వెళ్లే స్వాములు క్షేమంగా ప్రయాణించాలని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో బై%శీ%సా కాలనీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వాహనాల్లో శబరి యాత్రకు వెళ్లే స్వాముల కొరకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో శబరిమల కు వెళ్లే స్వాములు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా వాహన చోదకులు సైతం అతివేగమే ప్రమాదానికి కారణమైన విషయాన్ని మరవద్దని సూచించారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. యాత్రకు వెళ్ళే ముందు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా దూర ప్రయాణం కావడంతో డ్రైవర్లు సైతం వేగంపై నియంత్రణ ఉంచుకోవాలని పేర్కొన్నారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికంతో పాటు సేవాభావం సైతం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఆశమొల్ల మోహన్, గురుస్వాములు శివాజీ, భూమేష్, సాయిబాబా, సర్కిల్ సిఐలు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల మున్సిపాలిటీ లో జూనియర్ సివిల్(సెషన్) కోర్టు భవనం ప్రారంభానికి సిద్ధం చెయ్యాలి

**జిల్లా జడ్జీ సాయు రమాదేవి,,,**

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

గురువారం చేర్యాల మున్సిపాలిటీ లోనీ పాత ఎంపీడిఓ కార్యలయం లో ఏర్పాటు చేయబోయే జూనియర్ సివిల్ (సెషన్) కోర్టును అతి త్వరలో ప్రారంబించడానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి జిల్లా జడ్జీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.నేషనల్ హైవే నుండి భవనానికి లోనికి వచ్చే మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చెయ్యాలని బయట ఎలాంటి గుంతలూ కనబడకుండా పుడ్చాలని మున్సిపల్ అధికారులను తెలిపారు. కోర్టు ఆవరణలో ప్లాంటేషన్ చెయ్యాలని సూచించారు.బయట మెట్లవద్ద చుట్టూ రిలింగ్, లోపల ఫర్నీచర్ వసతి, మైక్ ఆరెంజ్ మెంట్లు, ఫ్లవర్ డెకరేషన్, ఎమైన చిన్న చిన్న మైనర్ రిపేర్లు లేకుండా పూర్తి చెయ్యాలని సూచించారు. హైకోర్టు పలువురు ప్రముఖులతో ప్రారంభం కావునా బారి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఎసిపి సతీష్ కి తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, పోలిస్, బార్ కౌన్సిల్ సభ్యులందరు సమన్వయం తో ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. వీరి వెంట సిద్దిపేట ఆర్డిఓ సదానందం, డిఎల్పిఓ మల్లిఖార్జున్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంపిడిఓ మహమ్మద్ అలీ, పోలిస్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# గంగుల వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్లో కాంగ్రెస్ నేతల ధర్నా

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 19 )**



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించి గంగుల కమలాకర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట్లో ముంచి తన రాజకీయ, వ్యాపార అవసరాల కోసం పార్టీలు మారిన గంగుల కమలాకర్ ను, టిఆర్ఎస్ నేత కేటీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో తోక తపాకాయతో పోల్చిన సంగతిని గుర్తు గుర్తు చేశారు. తాను రాజీనామా చేస్తే తెలంగాణ వస్తుందా అని రాజీనామా చేయకుండా పదవిని కాపాడుకున్న గంగుల కమలాకర్ కు,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సొంత పార్టీ అధిష్టానాన్ని సైతం ధిక్కరించి నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని హెలికాప్టర్ ను పెల్చేస్తామని ధైర్యంగా చెప్పిన పొన్నం ప్రభాకర్ కు ఎంత తేడా ఉందో కరీంనగర్ జిల్లా ప్రజలు అందరికీ తెలుసని అన్నారు. బిజెపితో రహస్య ఒప్పందంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి గెలుపొందిన గంగుల కమలాకర్ కు దమ్ముంటే తక్షణమే రాజీనామా చేసి ఎన్నికల్లోకి రావాలని, అప్పుడే పొన్నం ప్రభాకర్ కు ఉన్న సత్తా ఏమిటో తెలుస్తుందని సవాల్ విసిరారు.



## పిఎఫ్, ఈఎస్ఐ ప్రతి కార్మికుని హక్కు

**అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులకు సమస్యలు**
**బిఎంఎస్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 19**

కార్మికుడికి కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ ప్రధాన హక్కు లాంటివని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ అన్నారు.కార్మిక సంపర్క్ అభియాన్ లో భాగంగా రాధాకృష్ణన్ రెండు రోజులుగా కరీం నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అడ్డా కార్మికులు, స్ట్రీట్ వెండర్స్, హ్యాండ్లూమ్ వర్కర్స్, బేకరీ వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో ఉద్యోగులు, పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ తోపాటు బీడి కార్మికుల సమస్యలను బిఎంఎస్ నేతలు అడిగి తెలుసుకు న్నారు. పిఎఫ్ , ఈఎస్ఐ సమస్యలను కార్మికులు ఈ సందర్భంగా బిఎంఎస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్, పప్పుల సురేష్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలకు ప్రధాన కారణం యాజమాన్యాలకు అధికారులు ఇచ్చే అలసత్వం, వారి నిర్లక్ష్య ఫలితమే అన్నారు. స్ట్రీట్ వెండర్స్ కు అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా అనువైన ప్రదేశాలు చూపించకుండా, ట్రాఫిక్ ఆంక్షల పేరుతో వారిని వేధింపులకు గురి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు రేణిగుంట శంకర్, నక్క అరుణ్,రమణయ్య, శ్రీను పాల్గొన్నారు..



## పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్

**పటాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో అధిక ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిం చడానికి గురువారం నాడు ఎస్ ఎస్ సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద గల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎ.యం.పి.ఆర్. సిసి కెమెరాల ద్వారా ఫైన్ విధించడం జరుగుతుం దన్నారు. అన్ని పరిశ్రమలకు సంబంధించిన యాజమాన్యాలు సొసైటీలో మెంబర్ గా చేరాలని సూచించారు. ఈ సొసైటీ ద్వారా పరిశ్రమలు, పరిశ్రమలలో పని చేస్తున్న ఉద్యోగుల, మహిళా, ఉద్యోగుల భద్రత కు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల భద్రత, మహిళల రక్షణ, రవాణా, ట్రాఫిక్ రద్దీ, ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రీస్ సెక్యూరిటి, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణకు కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డియస్పి రవీందర్ రెడ్డి, ఎస్ ఎస్ సి జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పటాన్చెరు సబ్-డివిజన్ ఇన్స్పెక్టర్స్ లాలు నాయక్, నాగరాజు, స్వామి గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అహింస,సత్యం,ధర్మం: బాపూజీ నియమాలు

నేటి యువతకు గాంధీజీ మార్గదర్శనీయులు:KLRగుజరాత్ మూడ్రోజుల పర్యటనలో కాంగ్రెస్ నేత మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)... గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మూడ్రోజుల పర్యటనలో ఉన్న కిచ్చెన్నగారు వివిధ అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధ్యాయనం చేశారు. భారత దేశ స్వాతంత్ర్యోద్యమంలో సబర్మతి ఆశ్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. గాంధీజీ నివసించిన పుష్కరకాలంలో ఉప్పుసత్యాగ్రహం, దండియాత్ర ఇక్కడ నుంచే ప్రారంభించారని కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి గుర్తు చేసుకున్నారు.నాటి ప్రధాని నెహ్రూ గారు, భారత ప్రభుత్వం గాంధీజీ ఆశ్రమాన్ని జాతీయ స్మారక స్థలంగా గుర్తించటం భవిష్యత్ తరాలకు అహింస, సత్యం, ధర్మం, శాంతి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని KLR కొనియాడారు. విదేశీ వస్తువులను బహిష్కరిస్తూ... చేనేత వస్త్రాలనే ధరించాలని బాపూజీ నూలు వడికిన రాట్నం జాతీయ ఐక్యతకు చిహ్నంగా మారిందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తుచేశారు.దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన మహానీయుడు తిరిగిన హరిజన ఆశ్రమం చూసే భాగ్యం దక్కటం అదృష్టంగా భావిస్తున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 19 )**




రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కంటే ఎమ్మెల్యే పదవిని ఎక్కువ చెప్పుకున్న చరిత్ర కమలాకర్ ది అని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం సొంత పార్టీ నేతలను ఎదిరించిన చరిత్ర మా పొన్నం ప్రభాకర్ ది అని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం డీసీసీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం పొన్నం ప్రభాకర్ చేసిన పోరాటాన్ని యావత్ తెలంగాణ ప్రజానీకం ప్రశంసించిందని గుర్తు చేశారు.పొన్నం ప్రభాకర్ అవినీతి, అక్రమ దందాల డబ్బు సంచులతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి కాదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి కరీంనగర్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేసే హక్కు గంగుల కమలాకర్ కు ఎక్కడిదని ప్రశ్నించారు. నీలాగా పూటకో పార్టీ మారే వ్యక్తి పొన్నం ప్రభాకర్ కాదని, కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను వదలకుండా పార్టీ పునర్వైభవం కోసం పాటుపడి, పార్టీ మారాలని తన వద్దకు వస్తే చెప్పుతో కొడతానని బదులిచ్చిన నికార్సైన రాజకీయ నాయకుడు పొన్నం ప్రభాకర్ అని అన్నారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్ గా అత్యున్నత పదవి చేపట్టడం కరీంనగర్ కు గర్వకారణమని, పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల్లో ఎక్కడైనా పోటీ చేసే హక్కు పొన్నం ప్రభాకర్ కు ఉందని, అది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని గంగుల కమలాకర్ తెలుసుకోవాలని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ పక్క నియోజకవర్గానికి పోయి పోటీ చేశాడని చెబుతున్న గంగుల కమలాకర్, నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పక్క నియోజకవర్గంలో పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ ఎమ్మెల్యే అయి ఉండి నువ్వు ఎక్కడ ఉన్నావని, ఎమ్మెల్యే పదవినీ కాపాడుకోవడానికి ప్రాధేయపడిన చరిత్ర నీదైతే, తెలంగాణ కోసం సొంత పార్టీ నేతలను బెదిరించిన చరిత్ర పొన్నం ప్రభాకర్ ది అని శంకర్ గౌడ్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పకపోతే కరీంనగర్ లో నిన్ను తిరగనివ్వమని శంకర్ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ వైస్ జిల్లా ప్రెసిడెంట్ ఫహాద్, కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కృప సాగర్, మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు జాప శ్రావణ్ రెడ్డి మిర్జా కాశిఫ్ కొడుమెల్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాజుల జై గాజుల అజయ్ ప్రధాన కార్యదర్శి చెప్పండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మ్యకల శ్రీకాంత్ యాదవ్ మల్యాల టౌన్ ప్రెసిడెంట్ కటకం వినయ్ యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.





## వృద్ధాశ్రమం లో పండ్లు పంపిణి చేసిన అక్షయ శ్రీ

**(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)**

దేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకెనపల్లి దేవదాస్ గారి కూతురు అక్షయ శ్రీ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ ఖరా?నా గడ్డలోని ఉన్న వృద్ధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు దేవదాస్ సభ్యులు అక్షయ శ్రీ వినోదా దేవి మాళవిక సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం



కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం చేస్తామని ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని యూనియన్ కార్యాలయం నుంచి రైల్ నిలయం వరకు జరిగిన భారీ ర్యాలీలో వందలాది కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం రైల్ నిలయం వద్ద నిర్వహించిన సభలో శివగోపాల్ మిశ్రా మాట్లాడుతూ.. 8వ వేతన సంఘం సిఫార్సులను అమలు చేసేవరకు పోరాటం చేస్తామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేసినందునే దేశంలోనే అత్యధికంగా 13 జోన్లలో కార్మికులు ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్‌కు పట్టం కట్టారని అన్నారు. శివగోపాల్ మిశ్రాతోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన సికింద్రాబాద్ జోన్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావులను మజ్దూర్ యూనియన్ నాయకులు, కార్మికులు ఘనంగా సన్మానించారు.

## వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి

**రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వాళ్ళది: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 19**

కరీంనగర్ లో తమను వేధిస్తున్నారంటూ గురువారం వీధి వ్యాపారులు ధర్నా చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో బిజీగా కేంద్ర మంత్రి ఉన్నారు. అయితే వీధి వ్యాపారుల ధర్నా చేస్తున్న విషయాన్ని స్థానిక బీజేపీ నేతలు ఆయన ద్రుష్టికి తీసుకొచ్చిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు ఫోన్ చేశారు. పొట్ట కూటి కోసం వీదుల్లో వ్యాపారం చేసుకుంటున్న వాళ్ల వస్తువులను స్వాధీనం చేసుకుంటూ, ఫైన్లు వేస్తూ ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి ద్రుష్టికి తీసుకొచ్చారు. “వాళ్లంతా రెక్కాడితే డొక్కాడనోళ్లు. ఫైన్ల పేరుతో వేధిం చకండి. వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి. మానవతా ధ్రుక్పథంతో వ్యవ హరించి వాళ్లతో సామరస్యపూర్వకంగా మెలగండి”అని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని కోరారు

# అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలి: గులాం అహ్మద్ హుస్సేన్

### ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్, డిసెంబర్ 19 )



దేశాన్ని నిలువు దోపిడీ చేసిన బ్రిటిషర్లను తలదన్నేలా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని, నాడు దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలకు సైతం ఎదురొడ్డి పోరాడి, దేశానికి స్వాతంత్రం వచ్చాక దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు హక్కులు కల్పించడానికి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. గురువారం గులాం అహ్మద్ హుస్సేన్ ఒక పత్రికా ప్రకటనలో కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని పార్లమెంట్ సాక్షిగా దళితులపై ఉన్న కపట ప్రేమ బిజెపి నిజస్వరూపం బయటపడిందని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు అవమానపరచడం సిగ్గుచేటని అభివర్ణించారు. అమిత్ షా అగ్రకుల అహంకార మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి అధిష్టానా నికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి హోదాలో ఉన్న నరేంద్ర మోడీ అమిత్ షాను సమర్ధించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించకుంటే దేశంలో దళితులు ముస్లింలు బడుగు బలహీన వర్గాల పరిస్థితి ఎలా ఉంటుందో అమిత్ షా వ్యాఖ్యలను చూస్తే అర్థం చేసుకోవచ్చని అన్నారు. భవిష్యత్తులో బిజెపి ఆర్ఎస్ఎస్ ను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీని గెలిపించినందుకు ఒకసారి దళితులను మరోసారి ముస్లింలను ఇంకోసారి బడుగు బలహీన వర్గాలను టార్గెట్ చేసి ఆయా కులాల మతాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే బిజెపి ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశంలో పౌరులు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారని లేకుంటే అమిత్ షా వంటి అగ్రకుల అహంకారులు చేసే దురాగతాలకు ఈ దేశ పౌరులందరూ బలైపోయే దౌర్భాగ్యపు పరిస్థితి దాపురించేదని చెప్పారు. దేశ స్వాతంత్రోద్యమంలో పోరాటం చేసిన దళిత ముస్లిం నేతలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహానుభావుల చరిత్రను బిజెపి ఆర్ఎస్ఎస్ కనుమరుగు చేసే కుట్రలు చేస్తోందని అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు.

# మినీ స్టేడియం మంజూరుకు కృషి

**లైబ్రరీని సెంట్రల్ లైబ్రరీగా మారుస్తా**

**వేములవాడ పట్టభద్రులఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**వేములవాడ, డిసెంబర్, 19**






దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని తెలంగాణ తల్లికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని లైబ్రరీ ని బలోపేతం చేస్తూ సెంట్రల్ లైబ్రరీగా మార్చుతానని వెల్లడించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటానని తెలిపారు. చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నట్లయితే యువత ప్రయోజకులవుతారని పేర్కొన్నారు.. ఉమ్మడి 4 జిల్లాల పరిధిలో గత మూడు నెలలుగా పర్యటిస్తున్నానని,ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో 80% ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే విషయం దృష్టికి వచ్చిందని, వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తానని పేర్కొన్నారు... ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవచ్చు... నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు... బీఈడీ, డిఈడ్ యువతీ, యువకులకు తన సొంత నిధులతో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ అందిస్తున్నట్టు వెల్లడించారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఓటర్ నమోదు ప్రక్రియలో ముందున్నయువత.. ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, పరుశురాం, జితేందర్ రెడ్డి, శ్యాంసుందర్ , వి సతీష్ కుమార్, బాలచందర్, ఉమారాణి పాల్గొన్నారు.



## సింగరేణి ప్రాంతంలో అరుదైన బ్రహ్మ కమలం పువ్వు

**సూర్యుడు అస్తమించాక వికసించే పువ్వు బ్రహ్మ కమలం పువ్వు**

**ఆకుని నాటిన శ్రీనివాసరావు సతీమణి శ్రీదేవికి పలువురి అభినందనలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) డిసెంబర్ 19**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీలో సంవత్సరములో ఒకరోజు పూసే బ్రహ్మ కమలం పువ్వు వికసించింది. బ్రహ్మ కమలం పువ్వు పూసిన రోజే రెండు గంటల లోపె మొగ్గ లెక్క ముడుచుకుంటుంది. దీని ఆకు నాలుగు సంవత్సరాల క్రితం తీసుకువచ్చి ఆకుని నాటిన శ్రీనివాసరావు సతీమణి శ్రీదేవి. బ్రహ్మ కమలం పువ్వు వికసించడంతో చుట్టుపక్కల వారు వారింటికి వచ్చి చూసి ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రహ్మ కమలం పువ్వు సూర్యుడు అస్తమించినాకె వికసిస్తుంది. గౌతమ్ పూర్ లో నివాసముండే సింగరేణి జీఎం ఆఫీసులో ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ నకిరికంటి శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నరు. విరు గౌతమ్ పూర్ %జ%2-27 ఎ క్వాటర్లు నివాసముంటారు వీరి చుట్టుపక్కల అంతా పర్యావరణతో నిండి ఉంటుంది. ఇరువురు భార్యా భర్తలు మొక్కలు అంటే ప్రాణంగా చూసుకుంటారు. ఎంతో ఇష్టంగా బ్రహ్మ కమలం ఆకును తీసుకొచ్చి నాలుగు సంవత్సరాలుగా దాన్ని పరిరక్షిస్తూ ఈరోజు బ్రహ్మ కమలం పువ్వు వికసించడంతో వారు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అనేకులు చుట్టుపక్కల వారు వారి నివాసానికి చేరుకొని బ్రహ్మ కమలం పువ్వుని చూసి తరిస్తున్నారు.



## సేవలోనే సంతోషాలు చేకూరుతాయి

**చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**

**ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) డిసెంబర్ 19**



సాటి మనిషి సేవ లోనే మన సుఖసంతోషాలు దాగి ఉన్నాయి అని చుంచుపల్లి మండలం విద్యాశాఖ అధికారి బానోత్ బాలోజీ అన్నారు. రుద్రం పూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవి తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. జమాతే ఇస్లామి హింద్ శాఖ ఆధ్వర్యంలో వారికి నెల రోజులకు సరిపడా అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జమాతే ఇస్లామి హింద్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అనేక రకాలుగా సేవ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరణ ఇఖ్రాచదువుతో ప్రారంభం అయింది అని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా జ్ఞానాన్ని ఆర్జించడం మానకూడదు అని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. అందుకే కులమతాలకు అతీతంగా విద్యాభివృద్ధికి జమాత్ కృషి చేస్తుంది అని అన్నారు.ఈ పాఠశాల పూర్వ విద్యార్థి సర్వేశ్వర రావు నేటి అల్పాహారానికి సహాయం అందజేశారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఒక విద్యార్థికి ఆర్థిక సహాయం చేసారు.ఈ కార్యక్రమంలో లో జమాత్ సభ్యులు ముమ్మద్ షమీం , రబ్బానీ, మోలార్ ఉపాధ్యాయులు గణేష్ , లక్ష్మీ, రాధ, రాజకీయ సుల్తాన వెంకటేశ్వరరావు, ఇంద్రా దేవి, దీరజ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**

**ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) డిసెంబర్ 19**



జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరం లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారికి సూచించారు ట్రాఫిక్ నియంత్రణకు పనిచేసే ట్రాఫిక్ కానిస్టేబుల్ మైకులు మరియు కూలింగ్ హెల్మెట్లు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఇల్లందు క్రాస్ రోడ్ లో లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ కాశయ్య, నేషనల్ హైవేస్ ఈ ఈ యుగంధర్, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం, డి సి హెచ్ ఎస్ రవిబాబు మరియు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కేంద్రంలో చౌరస్త నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిన్న పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)... ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి బడంగ్పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దయాసాగర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, బాలాపూర్ మండల అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, సుర్ణగంటి విజయ్, కుమార్, భాస్కర్ బాలశివుడు, రంజిత్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**





## డిజిటల్ డ్రోన్ సర్వేను పరిశీలించిన కలెక్టర్

**అమృత్ 2.0 స్కీం కింద ఎంపిక**

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల, డిసెంబర్ -19**

సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన డిజిటల్ డ్రోన్ సర్వేను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. ప్రతిష్టాత్మక అమృత్ 2.0 స్కీం కింద సర్వే అఫ్ ఇండియా ఆద్వర్యంలో రూపొందిస్తున్న నూతన మాస్టర్ ప్లాన్ ల కొరకు సిరిసిల్ల పట్టణము ఎంపికైంది.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు సర్వే అఫ్ ఇండియాతో సిరిసిల్ల నూతన మాస్టర్ ప్లాన్ తయారీకై డిజిటల్ డ్రోన్ సర్వేను గురువారం ఉదయం 11.00 గంటలకు పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద నిర్వహించారు. సర్వేలో బాగంగా సర్వే అఫ్ ఇండియా సిబ్బంది విలీన గ్రామ పంచాయతీలు, సిరిసిల్ల పట్టణంలోని గుర్తించిన వివిధ లొకేషన్ పాయింట్ల నుంచి డిజిటల్ డ్రోన్ సర్వే చేయనున్నారు.ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లావణ్య,పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



## చర్ల మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని ఆధునికరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) డిసెంబర్ 19**

చర్ల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం పక్కన గ్రామపంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి గ్రంథాలయాన్ని యువ నాయకులు సందర్శించి గ్రంథాలయంలో ఉన్న సమస్యలను అలాగే గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను, గ్రంథాలయ ఆవరణలో గల వేదికను, అలాగే గ్రంథాలయ పరిసరాలను పరిశీలించారు. అలాగే రాష్ట్రంలో రానున్న జాబ్ క్యాలెండర్ అనుగుణంగా అన్ని రకాల ఉద్యోగ నోటిఫికేషన్లకు ఉపయోగపడే విధంగా అధునాతన పుస్తకాలను కొత్త ఎడిషన్ పుస్తకాలను అందుబాటులోకి తేవాలని గ్రంథాలయంలో ఉన్నటువంటి అన్ని పుస్తకాలను మార్చి వాటి స్థానంలో నూతన పుస్తకాలను,అలాగే ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగా నియామక పరీక్షలు ఆన్ లైన్ లో జరుగుతూ ఉండగా వాటి ప్రాక్టీస్ నిమిత్తం గ్రంథాలయంలో కొన్ని కంప్యూటర్లు అందుబాటులోకి తీసుకొచ్చి అలాగే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అలాగే గ్రంథాలయం పరిసరాలను ఎల్లప్పుడూ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షిస్తూ పచ్చదనంతో మంచి వాతావరణం అందించాలని అలాగే గ్రంథాలయం బయట ఉన్న వేదికకు కూడా మరమ్మతులు జరిపించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతూ మంచి కార్యక్రమాలు నిర్వహించాలని యువ నాయకులు చర్ల మండల తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అలాగే ఈ విషయం ను స్థానిక ఎమ్మెల్యే మరియు ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకువెళ్లి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని యువ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గుగులోత్ బాబు, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ మరియు భద్రాచలం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొడుతురి ప్రేమ్ సాయి పాల్గొన్నారు.

## కేటీఆర్ పై కేసు నమోదు హేయమైన చర్య.

**ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది**

**బి ఆర్ ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి**

**మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) ,డిసెంబర్ 19**



గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని ఇందులో భాగంగానే బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే ఆయనతో పాటు బిఆర్ఎస్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు విరమించుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పార్టీ నేతలు కార్యకర్తలు విశ్రమించబోరనీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు

## హెచ్‌ఎఫ్‌సీ కోచ్‌పై వేటు



హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్(హెచ్‌ఎఫ్‌సీ) చీఫ్ కోచ్ తాంగ్బోయి సింగ్టోపై వేటు పడింది. ఐఎస్ఎల్ ప్రస్తుత సీజన్‌లో హెచ్‌ఎఫ్‌సీ పేలవ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటూ టీమ్ మేనేజ్ మెంట్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దాదాపు ఐదేండ్లకు పైగా హెచ్‌ఎఫ్‌సీతో కొనసాగుతున్న సింగ్టోను గతేడాది హెడ్‌కోచ్‌గా నియమించింది. నిరుటి సీజన్‌తో పాటు ప్రస్తుత సీజన్‌లో జట్టు ప్రదర్శన దారుణంగా తయారైంది. హెచ్‌ఎఫ్‌సీ 11 మ్యాచ్‌ల్లో రెండు విజయాలు ఒక డ్రాతో 12వ స్థానంలో కొనసాగుతున్నది. సింగ్టో స్థానంలో శమీల్ చెంబాకత్ తాత్కాలిక కోచ్‌గా వ్యవహరిస్తాడని హెచ్‌ఎఫ్‌సీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. మణిపూర్‌కు చెందిన సింగ్టో గతంలో నార్త్‌ఈస్ట్ యునైటెడ్, కేరళ బ్లాస్టర్స్ సహాయక కోచ్‌గా వ్యవహరించాడు.

### త్రిష విజృంభణ
## బంగ్లాపై యువ భారత్ విజయం
### అండర్-19 ఆసియా కప్ టోర్నీ



మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో యువ భారత్ గెలుపు జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత అండర్-19 టీమ్ 8 వికెట్ల తేడాతో బంగ్లాపై ఘన విజయం సాధించింది. బంగ్లా నిర్దేశించిన 81 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 2 వికెట్లు కోల్పోయి 12.1 ఓవర్లలో 86 పరుగులు చేసింది. ఓపెనర్ గొంగడి త్రిష(46 బంతుల్లో 58 నాటౌట్, 10ఫోర్లు) అజేయ అర్ధసెంచరీతో కదంతొక్కగా, కెప్టెన్ నికీ ప్రసాద్(22 నాటౌట్) ఆకట్టుకుంది. 10 పరుగులకే ఓపెనర్ కమలిని(0) వికెట్ కోల్పోయిన భారత్‌ను తెలంగాణ డాషింగ్ బ్యాటర్ త్రిష ఆదుకుంది. బంగ్లా బౌలర్లను దంచికొడుతూ తన ఇన్నింగ్స్‌లో 10ఫోర్లతో చెలరేగింది. తొలి మ్యాచ్‌లో విఫలమైన త్రిష మలి మ్యాచ్‌లో సత్తాచాటి జట్టు విజయంలో కీలకమైంది. అనీసా అక్తర్(2/19) రెండు వికెట్లు తీసింది. తొలుత నిర్ణీత 20 ఓవర్లలో బంగ్లా టీమ్ 80/8 స్కోరుకు పరిమితమైంది. ఆయూశి శుక్లా(3/9), సోనమ్‌యాదవ్(2/6) ధాటికి బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. మొస్సామత్(11) టాప్‌స్కోరర్‌గా నిలువగా, మిగతావారు దారుణంగా విఫలమయ్యారు.

# తటస్థ వేదికల్లో ఇండియా వర్సెస్ పాకిస్థాన్..
## చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ లైన్ క్లియర్

**ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ జట్లు ఇక నుంచి తటస్థ వేదికలపై ఫైట్ చేయనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం నెలకొన్న ప్రతిష్టంభన దీంతో తొలగిపోయింది. ఆ టోర్నీ నిర్వహణకు ఐసీసీ నుంచి క్లియరెన్స్ వచ్చేసింది.**

భారత్ వర్సెస్ పాకిస్థాన్ అంటేనే హైవోల్టేజ్ సమరం. అయితే ఇక నుంచి ఆ రెండు దేశాలు తటస్థ వేదికలపై పోరాడనున్నాయి. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఐసీసీ లైన్ క్లియర్ చేసింది. ఇక నుంచి పాకిస్థాన్, ఇండియా మధ్య జరిగే వన్డే మ్యాచ్‌లను తటస్థ వేదికలపై నిర్వహించనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. 2024 నుంచి 2027 మధ్య ఐసీసీ నిర్వహించే అన్ని టోర్నీల్లో.. భారత్, పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికలపై జరుగుతాయని ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. అయితే 2028లో పాకిస్తాన్‌లో జరిగే మహిళల టీ20 వరల్డ్‌కప్‌కు కూడా ఈ నిబంధన వర్తించనున్నది. ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన ఇండియా మ్యాచ్‌లన్నీ యూఏఈలో జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఒప్పందం ప్రకారం.. వచ్చే ఏడాది భారత్‌లో జరిగే మహిళల ప్రపంచ కప్, 2026లో జరిగే టీ20 వరల్డ్‌కప్‌లోని భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికల్లో జరగనున్నాయి. 2008 ముంబై ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు.



వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను త్వరలో రిలీజ్ చేయనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ గెలుచుకున్నది. దాన్ని ఇప్పుడు ఆ దేశం డిఫెండ్ చేసుకోనున్నది. ఆ టోర్నీలో 8 దేశాలు ఆడనున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ ఉన్నాయి.

## సపోర్ట్ స్టాఫ్‌తో సరదాగా అశ్విన్..
## వీడియో రిలీజ్ చేసిన బీసీసీఐ

రవిచంద్రన్ అశ్విన్ .. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. అత్యధిక వికెట్లు తీసిన రెండవ భారత సిన్నర్‌గా అతని పేరిట రికార్డు ఉన్నది. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ టెస్టు ముగియగానే అతను తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇవాళ ఉదయం అశ్విన్ స్వంత పట్టణం చెన్నై చేరుకున్నాడు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం దక్కింది. అయితే బీసీసీఐ ఇవాళ తన ఎక్స్ పోస్టులో ఓ వీడియోను పోస్టు చేసింది. డ్రెస్సింగ్ రూమ్‌లో ఎప్పుడూ సరదాగా ఉండే అతను.. సపోర్టు స్టాఫ్‌తో ఫన్నీ మూమెంట్స్ గడిపాడు. జట్టు సభ్యులు, సపోర్ట్ స్టాఫ్‌తో నెట్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న అశ్విన్ వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. ఫీల్డ్‌పై అశ్విన్ పోరాటం చిరస్మరణీయమని, సపోర్ట్ స్టాఫ్‌తోనూ అతను ఇలా గడిపారంటూ తన ట్వీట్‌లో బీసీసీఐ తెలిపింది. 38 ఏళ్ల అశ్విన్ 106 టెస్టుల్లో 537 వికెట్లు తీసుకున్నాడు. కుంబ్లే 619 వికెట్లు తీశాడు. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్, ట్రైనర్ సోహమ్ దేశాయ్, అనలిస్టు హరి ప్రసాద్ మోహన్, మసార్ అరుణ్ కన్నడేతో కలిసి అశ్విన్ నెట్స్‌లో సరదాగా గడిపాడు. వారితో స్పిన్ బౌలింగ్ వేయించాడు.



# మహేష్ సరసన గ్లోబల్ బ్యూటీ ఫైనలా.?



ఒక్క అఫీషియల్ అప్‌డేట్ లేకపోయినా.. మహేష్, రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా ఎప్పుడు ట్రెండింగ్‌లోనే కనిపిస్తోంది. ట్రిపులార్ తరువాత గ్లోబల్ రేంజ్‌ను టార్గెట్ చేసిన జక్కన్న మహేష్ మూవీ కోసం ఆ రేంజ్ కాన్వాస్‌ను రెడీ చేస్తున్నారు. అందుకే గ్లోబల్ రేంజ్‌లో వినిపిస్తున్నాయి ఎస్ఎస్ఎంబీ 29 ట్రెండ్స్. ట్రిపులార్ తరువాత షార్ట్ బ్రేక్ తీసుకున్న జక్కన్న, వెంటనే మహేష్ మూవీ వర్క్ స్టార్ట్ చేశారు. ప్రీ ప్రొడక్షన్ కోసం ఏకంగా మూడేళ్ల టైమ్ తీసుకొని గ్లోబల్ రేంజ్ కంటెంట్‌ను సిద్ధం చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అయితే అఫీషియల్‌గా జక్కన్న సైడ్ నుంచి ఒక్క అప్‌డేట్ కూడా లేకపోయినా.. ఈ సినిమాకు సంబంధించిన ట్రెండ్స్ మాత్రం రెగ్యులర్‌గా కనిపిస్తున్నాయి. ఈ సినిమా కాస్టింగ్ విషయంలో జక్కన్న ప్లానింగ్ హాలీవుడ్ రేంజ్‌లో ఉందన్న న్యూస్ వైరల్ అవుతోంది. మహేష్‌కు జోడీగా హాలీవుడ్‌ను రూల్ చేస్తున్న ఇండియన్ బ్యూటీ ప్రియాంక చోప్రా కనిపించబోతున్నారన్నది లేటెస్ట్ వైరల్ న్యూస్. ఎస్ఎస్ఎంబీ 29ను గ్లోబల్ మూవీగా డిజైన్ చేస్తున్న జక్కన్న కీలక పాత్ర కోసం హాలీవుడ్ స్టార్ క్రిస్ హెమ్స్‌వర్త్‌ను తీసుకువచ్చేందుకు ట్రై చేస్తున్నారట. థార్, అవెంజర్స్ సీరిస్‌లతో ఇండియన్ ఆడియన్స్‌కు కూడా దగ్గరైన క్రిస్, మహేష్ మూవీలో నటిస్తే సినిమాకు వెస్ట్రన్ మార్కెట్‌లో హెల్ప్ అవుతుందని అంచనా వేస్తున్నారు ఆర్టిస్టులు మాత్రమే కాదు. టెక్నీషియన్స్ కోసం కూడా హాలీవుడ్ తలుపు తడుతున్నారట జక్కన్న. యాక్షన్, స్టంట్స్, విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో హాలీవుడ్ టెక్నీషియన్స్ హెల్ప్ తీసుకుంటున్నారు.



## అందానికే అసూయ పుట్టిస్తోందిగా..

తెలుగు ప్రేక్షకులకు బేబమ్మగా పరిచయమైంది హీరోయిన్ కృతి శెట్టి. మొదటి సినిమా విడుదలకు ముందే ఓ రేంజ్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాలతో అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. కానీ ఆ తర్వాత ఈ అమ్మడుకు అదృష్టం కలిసిరావడం లేదు. చాలా కాలం తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది బేబమ్మ అలియాస్ కృతి శెట్టి. బ్లూ కలర్ శారీలో సిగ్గుపడుతూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. తాజాగా కృతి శెట్టి లేటేస్ట్ ఫోటోషూట్ నెట్టింట తెగ వైరలవుతుంది. బ్లూకలర్ సిల్క్ శారీలో మరింత అందంగా కనిపిస్తుంది కృతి. సిల్వర్ జరీ అంచు చీరకట్టులో సింపుల్ గా రెడీ అయ్యింది. ట్రెడీషనల్ లుక్ కు ట్రెండీ లుక్ ఇచ్చి స్టనింగ్ అవుట్ ఫిట్ లో మెరిసిపోతుంది కృతి శెట్టి. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది కృతి శెట్టి. ఆ తర్వాత బంగర్రాజు, శ్యామ్ సింగరాయ్ వంటి చిత్రాలతో సూపర్ హిట్ అందుకుంది. కానీ ఆ తర్వాత నటించిన చిత్రాలన్ని ప్లాప్ అయ్యాయి. దీంతో కృతికి తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. మొదటి సినిమాతో సంపాదించుకున్న క్రేజ.. ఆ తర్వాత మాత్రం కాపాడుకోలేకపోయింది.

## ఫ్యాన్స్ వెయిటింగ్ ఇక్కడ.. ఒక్క బడా సినిమా పడితే ఈ అమ్మడి తిరుగుండదు..

స్టార్ హీరోయిన్స్ గా గుర్తింపు తెచ్చుకోవడం కోసం కష్టపడుతున్న భామల్లో అనన్య నాగళ్ళ ఒకరు. ఈ తెలుగుఅమ్మాయి తన అందం, అభినయంతో ఎంతో మంది ప్రేక్షకులను సొంతం చేసుకుంది. మల్లేశం సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది ఈ బ్యూటీ. తొలి సినిమాతోనే నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్ సినిమాలో కీలక పాత్రలో కనిపించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత అనన్య క్రేజ్ పెరిగిపోయింది. తొలి సినిమాతోనే నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020